జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి కె.అనిత**

**శ్రీకాకుళం, నవంబరు 30(వార్త):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 1న ఉదయం 10 గంటలకు అదనపు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ కె.అనిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి ప్రారంభమై 7 రోడ్ల జంక్షన్, జీటీ రోడ్, చిన్నబజార్ వీధి మార్గాన పాత బస్టాండ్ వరకు కొనసాగి, తిరిగి 7 రోడ్ల జంక్షన్‌కు చేరుకుంటుందన్నారు. అక్కడ మానవహారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం డీఎంహెచ్ఓ కార్యాలయానికి చేరుకుంటుందన్నారు. ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సమాజం నుంచి మద్దతుని ప్రోత్సహించడం, నివారణ, సంరక్షణ, ఐక్యత సందేశాన్ని విస్తృతంగా చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## పీఆర్‌టీయూ కోటబొమ్మాళి మండల అధ్యక్షుడిగా గొర్లె మహేశ్వరరావు



మహేశ్వరరావును అభినందిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్


**కోటబొమ్మాళి, నవంబరు 30(వార్త):** పీఆర్‌టీయూ కోటబొమ్మాళి మండల అధ్యక్షుడిగా గొర్లె మహేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, పీఆర్‌టీయూ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ పటిష్టతకు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి శాయశక్తులా ప్రయత్నిస్తానని తెలిపారు.

## పదో తరగతి ప్రతిభ పరీక్షకు విశేష స్పందన



**సోంపేట, నవంబరు 30(వార్త):** సోంపేటలోని కేఆర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల ప్రతిభ పరీక్షకు విశేష స్పందన లభించింది. పట్టణాలు వివిధ గ్రామాల నుంచి 759 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు విద్యాసంస్థల కరస్పాండెంట్ కొంచాడ శేషాద్రి తెలిపారు. ఈ పరీక్షల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులలో మొదటి బహుమతి కింద 5000 రూపాయలు, ద్వితీయ బహుమతి కింద 3000 రూపాయలు, తృతీయ బహుమతి కింద 2000 రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు. వీటితోపాటు జ్ఞాపికలు కూడా అందజేయనున్నట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ప్రిన్సిపాల్ జయశంకర్, తేజేశ్వరరావు, మణికుమార్ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



**సోంపేట, నవంబరు 30(వార్త):** మాకన్నపురం గ్రామానికి చెందిన ఉలాల హిమావతి గత నెలలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పైనుంచి జారిపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి సర్పంచ్ మద్దిల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెన్నార్ యువసేన కలిసి రూ.35100 సహాయాన్ని ఆదివారం అందజేశారు. హేమావతి మృతి చెందిన వెంటనే కుటుంబ సభ్యుల అనుమతితో ఆమె అవయవాలను దానం చేసిన విషయం తెలిసిందే. పేద కుటుంబానికి బాధల్లో ఉన్న సందర్భంలో సర్పంచ్ నాగేశ్వరరావు తోపాటు ఎంఎన్ఆర్ యువసేన సభ్యులు ఔదార్యాన్ని గ్రామస్తులు హర్షిస్తున్నారు. అనేక సందర్భాల్లో ఈ ప్రాంతంలో ఎవరికి కష్టమొచ్చిన వారి కష్టాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉంటున్న ఎంఎన్ఆర్ తీరు ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. కార్యక్రమంలో బి జోగారావు, ఎన్ శ్యామలరావు, బి దుర్గారావు, యు హరికృష్ణ, యు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రిగ్స్‌లో శ్రీముఖలింగం జడ్పీ పాఠశాల విద్యార్థుల సత్తా

**జలుమూరు, నవంబరు 30(వార్త):** కరవంజలో జరిగిన మండల స్థాయి గ్రిగ్స్ పోటీలలో శ్రీముఖలింగం జడ్పీ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. జూనియర్ బాలుర విభాగంలో ఖోఖోలో ప్రథమ స్థానం, కబడ్డీలో ప్రథమ స్థానం, వాలీబాల్లో ద్వితీయ స్థానం, సీనియర్ బాలికల విభాగంలో వాలీబాల్లో ద్వితీయ స్థానాలను సాధించారు. డిసెంబర్లో నిర్వహించబోయే నియోజకవర్గ స్థాయి పోటీలకు హాజరు అవుతారని పీడీ హరికృష్ణ తెలిపారు.




# పోలీసుల చర్యలతో డ్రంకెన్‌డ్రైవ్ కేసుల్లో శిక్షలు, జరిమాన

**-ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, నవంబరు 30(వార్త):** జిల్లాలో రహదారి భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను తగ్గించడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే బహిరంగ మద్యం సేవనం, పబ్లిక్ న్యూసెన్స్‌ను అరికట్టే దిశగా జిల్లా పోలీ సులు చేపట్టిన కఠిన తనిఖీలు, అమలు చర్యలతో అనేక కేసుల్లో కోర్టులు శిక్షలు, జరిమానాలు విధిస్తున్నాయని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 17,509 వేలకి పైగా డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు కాగా, వీటిలో 8,594వేలకి పైగా కేసుల్లో కోర్టులు శిక్షలు, జరిమానా విధించాయన్నారు.

### కోర్టులు విధించిన శిక్షలు.. జరిమానాలు..

డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ కేసుల్లో 28 మందికి శిక్షలు, 113 మందికి జరిమానాలు విధించబడ్డాయి.

**శిక్షలు:** 60 రోజులు 1 కేసు, 45 రోజులు 1 కేసు, 30 రోజులు 8 కేసులు, 20 రోజులు 4 కేసులు, 10 రోజులు 2 కేసులు, 7 రోజులు 11 కేసులు, 2 రోజులు ఒక కేసులో శిక్ష విధించారు.

### జరిమానాలు

113 కేసుల్లో రూ.10,000 చొప్పున..పైగా జరిమానా విధించారు.

కోర్టుల ద్వారా ఇప్పటివరకు 8,594 వేల కేసులలో మొత్తం సుమారు రూ.38 లక్షలు జరిమానా వేసినట్లు తెలిపారు.


మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక ప్రాణ నష్టం కలిగించే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు జిల్లాలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతు న్నాయి. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగించే వారి మీద ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్ష




**శ్రీకాకుళం, నవంబరు 30(వార్త):** అరసవల్లిలోని పీఆర్‌టీయూ భవనంలో ఆ సంఘం ఆధ్వర్యంలో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ మోడల్ పరీక్ష ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షకు సుమారుగా 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలో శ్రీకాకుళం నియోజకవర్గ స్థాయిలో ప్రథమ బహుమతి వమరవల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన బి.సుమ దక్కించుకుంది. ద్వితీయ బహుమతి శ్రీకాకుళం జీజీహెచ్ఎస్‌కు చెందిన పి.వైష్ణవి, తృతీయ బహుమతి శ్రీకాకుళం జీజీహెచ్ఎస్‌కు చెందిన టి.గీతాశ్రీ, నాలుగో బహుమతి దీపావళి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎల్.తేజ గెలుచుకున్నారు. విజేతలకు ఎమ్మెల్యే గొండు శంకర్ నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర పీఆర్‌టీయూ పూర్వ అధ్యక్షుడు భైరి అప్పారావు, జిల్లా నాయకులు పప్పల రాజశేఖర్, దానేటి కేశవరావు, ఇప్పిలి సీతరాజు, మాధవరావు, సత్యనారా యణ, బాబూరావు, కోటబొమ్మాళి మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు గొర్లె మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ఐసీటీసీ సేవలతో హెచ్ఐవి నియంత్రణ

**- డాక్టర్ టి.వెంకటేశం**

**సోంపేట, నవంబరు 30(వార్త):** హెచ్ఐవి నియంత్రణలో ఐసిటిసి సేవలతో సత్ఫలితాలు ఉంటున్నాయని సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి వెంకటేశం తెలిపారు. సోమవారం వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ఆదివారం ఆయన వార్తతో మాట్లాడుతూ నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ద్వారా హెచ్ఐవి పట్ల అవగాహన కల్పించడం, అవసరమైన వారికి నిర్ధారణ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం, ప్రవర్తన లోపాలు సరి చేయడం, లైంగిక వ్యాధుల నిర్ధారణ, చికిత్స, కండోమ్ వాడకం, హెచ్ఐవి తీవ్రత లెక్కించే పరీక్ష కేంద్రాలు నెలకొల్పడంతో పాటు అందరికీ అందుబాటులో ఏఆర్టి చికిత్స కేంద్రాలు ఏర్పాటు అలాగే ఎల్ఏసిలు విడతలవారీగా ఏర్పాటు చేయడం వలన ఈ వ్యాధి అదుపులోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సోంపేటలో ఐసీటీసీ కేంద్రం నెలకొల్పిన నాటి నుండి 2020 వరకు 645 కేసులు నమోదు కాగా 2020 నుండి 2025 వరకు అతి తక్కువ సంఖ్యలో నమోదయ్యాయని తెలిపారు హెచ్ఐవి పట్ల అనుమానం ఉన్నవారు, సుఖ వ్యాధులు ఉన్నవారు, వివిధ అ నారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చేవారు ప్రవర్తన శైలిలో మార్పు కొరకు నిపుణులతో కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హెచ్ఐవి నిర్ధారణ అయితే వారిని ఎఆర్టి కేంద్రాలకు పంపించి ప్రత్యేక చికిత్స కౌన్సిలింగ్ ద్వారా నయం చేసేందుకు కృషి జరుగుతుందని అన్నారు. ప్రజల్లో ఏమాత్రం



అనుమానం ఉన్న వెంటనే ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తీవ్ర హెచ్ఐవి వ్యాధితో మందులు వాడే వారికి పింఛన్ సదుపాయం కూడా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఒకవేళ చదువుకుంటున్న విద్యార్థులు అయితే కేంద్ర ప్రభుత్వ సహాయం కూడా అందుతుందని అన్నారు.

# పెంచలయ్య హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**పలాస, నవంబరు 30(వార్త):** ప్రజా కళాకారుడు పెంచలయ్య హత్యకు నిరసనగా ప్రజా కళాకారులు, సామాజిక కార్యకర్తలు నిరసన తెలియజేస్తూ పలాసలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నెల్లూరులో పెంచలయ్య అనే ప్రజానాట్యమండలి కళాకారుణ్ణీ గంజాయి ముఠా హత్య చేసింది.ఆ పెంచలయ్య కళాకారుడు గంజాయికి, డ్రగ్స్ కి వ్యతిరేకంగా కళారూపాల ద్వారా ప్రచారం చేసేవాడు. ప్రజల్లో చైతన్యం కలిగించడం గమనించిన గంజాయి ముఠా కక్షగట్టి అతని అడ్డు తొలగించుకోవాలని, ఈ హత్యకు పాల్పడింది. దీన్ని ప్రజాతంత్ర వాదులు, కళాకారులు, కవులు, ప్రజా స్వామిక వాదులు అందరూ ఖండించాల్సిన అవసరం ఉంది. ఈ హత్యను ఖండిస్తూ ఆదివారం సాయంత్రం 6 గంటలకు కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద నుండి ప్రజా కళాకారులు ,సామాజిక కార్యకర్తలు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవోస్, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల. గోపాల్, ప్రజా కళాకారుడు కె హేమసూదన్, సామాజిక కార్యకర్త నక్క అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యం కల్గిస్తూ సామాజిక బాధ్యత నిర్వహిస్తున్న పెంచలయ్యను హత్య చేయడం భాధాకరమని అన్నారు. పెంచలయ్య హత్యకు పాల్పడిన గంజాయి ముఠాను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బల్ల చిట్టిబాబు, పి శశిధర వర్మ, సోమేశ్వరరావు, బి కృష్ణారావు,టి రాజు, లోకనాదం,కె సుహాసిని, యన్ డిల్లేశ్వరి,కామేసు, పి శ్రీనివాస రావు , ఏపీ ఎన్జీవోసంఘం ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరావు, నిర్మల,డి ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్వగ్రామనికి చేరుకున్న చంటి మృతదేహం



**ఇచ్ఛాపురం, నవంబరు 30(వార్త):** పొట్టకూటి కోసం దుబాయ్ దేశం వలస వెళ్లిన యువకుడు దొంకురు గ్రామ వాసి అయిన బడే చంటి ఈ నెల 24 న ఫోర్ జోన్ ఇండస్ట్రీస్ కంపెనీ యందు ఎవరు లేని సమయంలో బలవన్మరానికి పాల్పడి మృతి చెందారు. ఈ మృతి పట్ల కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తపరిస్తున్నారు. అనంతరం ఫోర్ జోన్ ఇండస్ట్రీస్ కంపెనీ తో మరియు ఇండియన్ అసోసియేషన్ వారితో సుమారుగా 3 రోజులు ముమ్మరంగా సంప్రదింపులు జరిపిన తర్వాత తెలుగు కమ్యూనిటీ గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి అధ్యక్షుడు నరసింహ సహాయం తో డెడ్ బాడీని హైద్రాబాద్ ఎయిర్పోర్ట్ కి రప్పించి అనంతరం హైదరాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి అంబులెన్స్ ద్వారా మృతుడు స్వ గ్రామం దొంకురు తెప్పించి, దహన సంస్కరణలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర్జుపాడు పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బుడ్డ రిషి (కళ్యాణ్) బడే రామారావు చాలాపరాయి చిన్నారావుమరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన యువసూర్య సభ్యులు



**ఇచ్ఛాపురం, నవంబరు 30(వార్త):** రత్తకన్న రోడ్ లో యువసూర్య చారిటబుల్ ట్రస్టు మాసోత్సవాల సందర్భంగా ట్రస్టు చైర్మన్ న్యాయవాది రాంబాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. యువత ప్రేమ్ సాహు,. ధర్మరాజు మరియు బత్తిన కృష్ణయ్య తో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటి వాతావరణ పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో రత్తకన్న యువత పాల్గున్నారు.

## రాజారాంపురం తీరంలో సందర్శకుల సందడి



**పోలాకి, నవంబరు 30(వార్త):** పోలాకి మండలం రాజారాంపురం సముద్ర తీర ప్రాంతంలో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. మార్గశిర మాసం ఆదివారం సందర్భంగా పలు ప్రాంతాల నుంచి రాజారాంపురం గ్రామానికి చేరుకుని చిన్నారులతో పాటు సముద్ర స్నానాలు చేసేందుకు ఉత్సాహం చూపారు. అయితే ఎస్సై జి. రంజిత్ పోలీస్ బందోబస్తు చేపట్టారు. ప్రమాద స్థలంలోకి సందర్శకులు వెళ్ళొద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు.

## ఫోన్లో శక్తి యాప్ ఉంటే.. రక్షణ మీ వెంటే

**నరసన్నపేట, నవంబరు 30(వార్త):** నరసన్నపేట మండలం యారబాడులో శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామస్థులకు శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీతో శక్తి యాప్ రూపొందించిందని, ఆపద సమయంలో పోలీసు రక్షణ వెంటనే అందుతుందని హెచ్.సి.గిరిధర్ తెలియజేశారు. ఫోన్లో శక్తి యాప్ ఉంటే పోలీస్ రక్షణ ఉన్నట్టే అని తెలియజేశారు. టెక్కలి ఎస్సై-2, ఉమెన్ కానిస్టేబుల్ యశోద, సర్పంచ్ వై.రమేశ్ పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఆర్మీ రిటైర్డ్ లాన్స్ నాయక్ గోవిందరావు మృతి



**మందస, నవంబరు 30(వార్త):** మందస పట్టణానికి చెందిన పులిగోరు గోవిందరావు(63) మరణించారు.
దేవరవీధికి చెందిన ఆయన సికింద్రాబాద్లో 125వ బెటాలియన్ టెరిటోరియల్ ఆర్మీలో లాంచ్ నాయక్ కేడరులో ఉద్యోగ విరమణ చేశారు.
పులిగోరు ముత్యాలరావు, అమ్మాజమ్మ దంపతులకు జన్మించిన ఆయనకు ముగ్గురు సోదరులు ఉండగా, వీరిలో ఇద్దరు ప్రసాదరావు, లక్ష్మీనారాయణ మరణించారు. మరో సోదరుడు మోహనరావు ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. మంచి కుటుంబంగా వీరికి మందసలో పేరుంది. గోవిందరావు మరణం పట్ల పలువురు సంతాపం తెలిపారు.

# దొంగతనం కేసులో ఇద్దరి అరెస్టు

### -రూ.2.30 లక్షల సొత్తు స్వాధీనం

**పలాస, నవంబరు 30(వార్త):** వరుస దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు యువకులను అరెస్ట్ చేసామని కాశీబుగ్గ ఇంచార్జ్ డిఎస్పి లక్ష్మణ్ మూర్తి వెల్లడించారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. గత నెల రోజులుగా చోటుచేసుకున్న నాలుగు ద్విచక్ర వాహనాల దొంగతనాలను విచారణలో భాగంగా పోలీసులు అన్వేషిస్తుండగా, ఆదివారం వాహనాల తనిఖీల సందర్భంగా నిందితులను పోలీసుల అరెస్టు చేసామని చెప్పారు. కాశీబుగ్గ సీఐ పి. సూర్యనారాయణ వివరాల ప్రకారం అరెస్టు చేసిన నిందితులు శ్రీకాకుళం జిల్లా నివాసితులు. వీరిద్దరి పేర్లు భూసార లక్ష్మణరావు, పిండ్రాల చిన్న తెరిపారు. ప్రాథమిక విచారణలో నిందితులు పలాస-కాశీబుగ్గలో నాలుగు బైక్సను దొంగిలించినట్టు ఒప్పుకున్నారు. వీరు నేరచరిత్ర లో భాగంగా ఇంతకుముందు కూడా వీరు శ్రీకాకుళంలోని ఓ ఇంట్లో 5 తులాలు వెండి, బొబ్బిలిలో మరో ఇంట్లో 12 తులాలు బంగారం దొంగతనం చేసినట్టు విచారణలో చెప్పినట్లు వెల్లడించారు. ప్రస్తుతం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డిఎస్పితెలిపారు. ఈ మీడియా సమావేశంలో కాశీబుగ్గ ఇంచార్జ డీఎస్పీ లక్మణమూర్తి, సీఐ సూర్యనారాయణ, కాశిబుగ్గ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి





**సారవకోట, నవంబరు 30(వార్త):** సారవకోట మండలం చిన్నగుజ్జువాడ దగ్గర ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ బి. లక్ష్మణ రావు మృతి చెందాడు. సారవకోట నుంచి చిన్నగుజ్జువాడ వైపు ట్రాక్టర్తో వెళ్తుండగా చిన్నగుజ్జువాడ చెరువుకు ఎదురుగా ఉన్న మలుపు దగ్గర ట్రాక్టర్ పొలంలోకి దూసుకుపోయింది. డ్రైవర్ లక్ష్మణ ట్రాక్టర్ కింద ఉండిపోవడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.

## ఆదిత్యుడి ఆదాయం రూ.6.86లక్షలు

**శ్రీకాకుళం, నవంబరు 30(వార్త):** అరసవల్లిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి టికెట్లు రూపేనా రూ.3,70,100లు, పూజలు, విరాళాల రూపంలో రూ.79,459లు, ప్రసాదాల రూపంలో రూ.2,37,160లు ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో ప్రసాద్, తెలిపారు

## ఆలయానికి నిధుల మంజూరు..
## మంత్రికి నేతల ప్రశంస

**కోటబొమ్మాళి, నవంబరు 30(వార్త):** టెక్కలి నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడంలో చొరవ చూపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి కూటమి నేతలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రావివలస ఎండల మల్లికార్జున స్వామి దేవాలయం, కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి ఆలయం.. ఈ రెండు దేవాలయాల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించే ప్రక్రియలో మంత్రి చూపిన చొరవను నేతలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇటీవల ప్రభుత్వం నిధుల మంజూరుకు సంబంధించిన ఉత్తర్వులు తమకు ఎంతో ఆనందం కలిగించాయని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన నాయకులు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మంత్రి చూపుతున్న నిబద్ధత ప్రజాసేవ పట్ల ఆయనకున్న కృతనిశ్చయానికి నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మంత్రి అచ్చెన్నాయుడు కి శాలువా కప్పి సత్కరించారు.


## జన సైనికుడు కుటుంబానికి చేయూత



**ఇచ్ఛాపురం, నవంబరు 30(వార్త):** లొద్దపుట్టి గ్రామానికి చెందిన జన సైనికుడు రాజేష్ ఇటీవల మరణించడంతో, అదే గ్రామానికి చెందిన జన సైనికులు అందరూ కలిసి మృతుడి తల్లి ఇసురు లొల్లమ్మ కి ఇచ్ఛాపురం జనసేన పార్టీ నాయకులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు గ మరియు లొడ్డపుట్టి గ్రామ పెద్దలు జనసేననాయకులు సమక్షంలో ఆ కుటుంబానికి రూ.12000లు ఆర్థిక సహాయం అందజేసి బాసటగా నిలిచారు. ఈ సందర్భంలో స్థానిక జనసైనికులు అందరూ కూడా పాల్గొన్నారు.

## నిర్వహణ లోపం.. వెలగని వీధి దీపం





**జి.సిగడాం, నవంబరు 30(వార్త):** టంకాల దిగ్గు వలస గ్రామంలో పలు విద్యుత్ వీది స్తంభాలు విద్యుత్ కాంతులకునోచుకోకపోవడంతో ఆ ప్రాంతాల్లో చీకటి పడితే ఎటు చూసినా అంధకారం నెలకొంటుంది.వీది దీపాలు వెలగకపోవడంతో వీధి వాసులకు తప్పని తిప్పలు అంటూ అరోపణలు వినిపిస్తున్నాయి.స్థానిక ప్రజలు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. వీధి దీపాలు సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## హెచ్ఐవి ఆకారంలో చిన్నారులు

**సారవకోట, నవంబరు 30(వార్త):** అవలింగి జేబీటీ కాన్వెంట్ విద్యార్థులు డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని సందర్భంగా ఆదివారం పాఠశాల ఆవరణలో (ఇంగ్లీష్ అక్షరాల్లో )హెచ్ఐవి అక్షరాలలో కూర్చునే విధంగా పాఠశాల వ్యవస్థాపకులు ఏర్పాటు చేశారు. తోటి విద్యార్థుల తో పాటు గ్రామ ప్రజలు చిన్నారులు హెచ్ఐవి ఆకారంలో కూర్చునే అక్షరాలను తిలకించి ఆనంద పరవస్తులయ్యారు. పాఠశాల వ్యవస్థాపకులను ఈ సందర్భంగా అభినందించారు



## ధాన్యం లోడుతో ట్రాక్టర్ బోల్తా



**నరసన్నపేట, నవంబరు 30(వార్త):** ధాన్యం లోడుతో వెళుతున్న ట్రాక్టర్కి ప్రమాదం తప్పింది. ఆదివారం నరసన్నపేట నుంచి కోమార్తి రైస్ మిల్లుకు ట్రాక్టర్పై ధాన్యం తరలిస్తుండగా ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న సర్వీస్ రోడ్డులో ప్రమాదానికి గురి అయింది. ట్రాక్టర్ ఇంజన్ ముందు బేరింగ్ విరిగిపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని సిబ్బంది తెలిపారు. అతి వేగంగా వెళ్లకపోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు.

## బోయిన గోవిందరాజులకు సత్కారం



**పలాస, నవంబరు 30(వార్త):** పలాస పారిశ్రామికవాడలో కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులను ఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా పలాస పారిశ్రామికవాడ అధ్యక్షులు మల్లా రామేశ్వరరావు మాట్లాడుతూ బోయిన గోవిందరాజును సత్కరించుకోవడం మన కళింగ కోమట్ల లక్ష్మన్నారు. ఇలాంటి పదవులు ఎన్నో వరించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని చెప్పారు. గోవిందరాజులను ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలాస పారిశ్రామికవాడ ఉప అధ్యక్షులు శ్రీ తాలాసు శ్రీనివాస్, పలాస వైశ్య ప్రముఖులు మల్లా రామలింగేశ్వరరావు, మల్లా నాగరాజు, పొట్నూరు శ్రీనివాసరావు, దండుగోపాలపురం వైశ్య శ్రేష్ఠులు శ్రీ అందవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ



**మందస, నవంబరు 30(వార్త):** మందసలోని వివేకానంద విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ చూపారు. గుడారిరాజమణపురం(వీరగున్నమ్మపురం)లో జరిగిన మండల స్థాయి గ్రిగ్స్ పోటీల్లో బ్యాట్మెంటన్ సీనియర్ విభాగంలో విద్యార్థులు కీర్తన సాహు, హేమ వరుణ్ ప్రథమ స్థానం సాధించారు. విద్యార్థుల ప్రతిభ పాఠశాలతో పాటు ఈ ప్రాంతానికి గర్వకారణమని మండల విద్యాధికారి ఎం.లక్ష్మణరావు, వివేకానంద విద్యానికేతన్ పీఈటీ, ప్రధానోపాధ్యాయుడు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## తాళ్లవలసలో డయేరియాతో ఒకరి మృతి

### - టెక్కలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు



**సంతబొమ్మాళి, నవంబర్ 30 (వార్త):** తాళ్లవలస గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలి ఒకరు మృతి చెందారు. ఈ వ్యాధి బారిన పడి పలువురు రోగులు టెక్కలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత రాత్రి తాళ్లవలస గ్రామంలో పలువురికి డయేరియా వ్యాధి సోకడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన టెక్కలి జిల్లా ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకువెళ్లారు. వీరిలో మార్పు చిన్నారావు (72) అనే వ్యక్తి టెక్కలి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం 4 గంటలకు మరణించాడు. అలాగే గున్న రుద్రమ్మ, గున్న పాపారావు, సీపాన కొండయ్య, చల్ల రాములు ప్రస్తుతం టెక్కలి ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా, కిడ్నీ వ్యాధి తో బాధపడుతున్న బండారు గోవిందరావు అనే వ్యక్తి ప్రస్తుతం శ్రీకాకుళం రిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే దండుగోపాలపురం ప్రాథమిక కేంద్రం డాక్టర్ విశ్వనాధ్ గంగాధర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామం లో పర్యటించి వివరాలు సేకరించారు. ఇంటింటా తిరిగి వ్యాధి లక్షణాలు ఎవరికైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటున్నారు. డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి విజయకుర్ వర్మ ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ మహేష్ ఆధ్వర్యంలో సిబ్బంది మంచినీటి బావుల్లో నీటిని సేకరించి టెస్టింగ్ చేపించారు. మంచి నీటి బావులలో క్లోరినేషన్ చేశారు. అలాగే వీధులలో మురికి కాలువలు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

## శ్రీముఖలింగేశ్వర క్షేత్ర మహాత్యం..

# ట్రైలర్..పోస్టర్ విడుదల



**జలుమూరు, నవంబరు 30(వార్త):** శ్రీదేవి పిక్చర్స్ నిర్మాణంలో, శతచిత్ర దర్శకుడు సాయి ప్రకాష్ దర్శకత్వం వహిస్తున్న "శ్రీముఖి లింగేశ్వర క్షేత్ర మహత్యం" చలనచిత్రానికి సంబంధించిన ట్రైలర్ పోస్టర్ను బెంగళూరులోని సాయి ప్రకాష్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొని, సినిమా రూపకల్పన, కథనం గురించి వివరాలు వెల్లడించింది. దర్శకుడు సాయి ప్రకాష్ మాట్లాడుతూ, "ఈ ఆధ్యాత్మిక అంశంతో రూపొందుతున్న చిత్రాన్ని అత్యంత భక్తి భావంతో, సాంకేతిక నైపుణ్యంతో రూపొందిస్తున్నాం. చిత్ర నిర్మాణం వచ్చే ఏడాది లోపే పూర్తవుతుంది" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీముఖలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు నాయుడుగారి రాజశేఖర్ పాల్గొని, ఆలయ మహత్యాన్ని సినీ రూపంలో ప్రపంచానికి పరిచయం చేయడం ఆనందకరమని అభినందనలు తెలిపారు. చిత్ర యూనిట్ తెలిపిన సమాచారం మేరకు, ఈ చిత్రం ఆధ్యాత్మికతతో పాటు స్థానిక సంస్కృతి-సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా రూపొందించబడుతోంది. ప్రేక్షకులకు భక్తి, భావోద్వేగాలను పండించే చిత్రమవుతుందనే నమ్మకాన్ని బృందం వ్యక్తం చేసింది.

## లౌకిక ప్రజాస్వామ్యక విలువలను కాపాడుకుందాం



**మందస, నవంబరు 30(వార్త):** రాజ్యాంగ దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా సాయి మోహన్ రిసోర్సెస్ ఫౌండేషన్ మందస ప్రతినిధులు హైస్కూల్లో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. సందర్భంగా నిర్వహించిన సమావేశానికి హెచ్ఎం మక్కా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రాజ్యాంగం వ్యక్తి స్వేచ్ఛకు, అపరిమితమైన అవకాశాలు కల్పించిందని, దళిత బహుజనులకు రాజ్యాంగం మార్గదర్శకంగా నిలిచిందని ఆయన రాజ్యాంగాన్ని కొనియాడారు. ఎస్.ఎం.ఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో ఆదర్శప్రాయమంటూ ప్రశంసించాచారు. సోషల్ వర్కర్ గిన్ని తిరుపతిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలకు అనేక హక్కులు విధులు ఇచ్చిందని అన్నారు. హక్కులను అనుభవించడమే కాకుండా విధులను నిర్వర్తించడంలో కూడా బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. ఈ హైస్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థి డాక్టర్ పట్నాల మోహనరావుఆచారి ఎంతో బాధ్యతతో మందస గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ, రాజ్యాంగం నిర్దేశించిన బాధ్యతలతో మనకు ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రజాతంత్ర ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి మద్దిల వినోద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకున్నప్పుడే సమాజాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. మల్లారెడ్డి రాజు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని పొందినపుడే తరగతి గదిలో రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్ద గలమని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ రావు, సుశాంత రౌలో, దుర్గ ప్రసాద్, సురేంద్ర పండా, ప్రశాంత్, భార్గవ్, పూర్వ విద్యార్థి మామిడి కోదండరావుతో పాటు స్టూడెంట్స్ పాల్గొన్నారు. టాలెంట్ టెస్టులో సీనియర్, జూనియర్ విభాగంలో మొదటి బహుమతులు బిందు, డి.నిరంజన్, ద్వితీయ బహుమతులు ఎ.పల్లవి, పి.నికిత, తృతీయ బహుమతులు అస్మిత, బి.లాస్య బహుమతులను ఉపాధ్యాయుల చేతుల మీదగా విజేతలు అందుకున్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546